## జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయండి

- ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యామ్ సుందర్


సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యామ్ సుందర్

కోదాడ టౌన్, మార్చి 6 : ఈ నెల 16న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యామ్ సుందర్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని కోర్టు హాల్‌లో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గాలి శ్రీనివాస్‌నాయుడు అధ్యక్షతన న్యాయవాదులు, పోలీసు అధికారులతో జాతీయ లోక్ అదాలత్‌కు సంబంధించి నిర్వహించిన సమావేశంలో పలు సూచనలు చేశారు. సివిల్ కేసులతో పాటు రాజీపడదగిన క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్, బ్యాంక్ సంబంధిత కేసులు ఎక్కువగా పరిష్కారమయ్యేలా కృషి చేయాలని సూచించారు. సమావేశంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శరత్‌బాబు, మంద వెంకటేశ్వర్లు, నాళం రాజన్న, ఉయ్యాల నరసయ్య, కోదండ పాణి, ఆయా మండలాల పోలీస్ అధికారులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## ముందస్తు వైద్య పరీక్షలు చేయించుకోవాలి

- జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగేంధర్‌రావు


గుండె పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు, పక్కన జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగేంధర్‌రావు

సూర్యాపేట, మార్చి 6 : ముందస్తు వైద్య పరీక్షలతో చాలా వరకు జబ్బులను నియంత్రణలోకి తేవొచ్చని జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికా యుగేంధర్‌రావు అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో నేరేడుచర్ల జడ్పీటీసీ రాపోలు నర్సయ్య కుమారుడు, అపోలో హాస్పిటల్ గుండె వైద్య నిపుణుడు డాక్టర్ రాపోలు కరుణాకర్ ఆధ్వర్యంలో జడ్పీటీసీలు, ఎంపీపీలకు ఉచిత గుండె పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన జడ్పీ చైర్‌పర్సన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ముందస్తు పరీక్షల ద్వారా తక్కువ ఖర్చుతో వైద్యం చేయించుకోవచ్చని, వాటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. 150 మందికి గుండె పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈఓ శిరీష పాల్గొన్నారు.

## 'రైతు నేస్తం' సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్


పెన్‌పహాడ్ తాసీల్దార్ కార్యాలయంలో సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట్రావ్

పెన్‌పహాడ్, మార్చి 6 : రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రైతు నేస్తం కార్యక్రమాన్ని గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించి అనంతరం రైతులతో ముఖాముఖీ మాట్లాడారు. ప్రతి మంగళ, శుక్రవారం రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అనుభవజ్ఞులైన శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు వ్యవసాయంలో రైతుల సమస్యలు నేరుగా తెలుసుకుని సలహాలు, సూచనలు అందిస్తారన్నారు. అనంతరం తాసీల్దార్ కార్యాలయ పరిసరాలను, రికార్డులను పరిశీలించారు. కార్యాలయానికి వచ్చిన రైతులు, ప్రజలను ఒక్కొక్కరిని పిలిపించుకుని సమస్యలను విని తక్షణ పరిష్కరించారు. కార్యాలయానికి వచ్చే రైతులను తిప్పించుకోకుండా వెంటనే సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈఓ శిరీష, మండల ప్రత్యేక అధికారి రాములు, ఏడీ వెటర్నరీ జానయ్య, ఏడీఏ టెక్నికల్ వేణుగోపాల్, అగ్రికల్చర్ అధికారి జగన్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి, తాసీల్దార్ మహేందర్‌రెడ్డి, డీటీ లాలూనాయక్, ఆర్ఐలు మట్టయ్య, స్వప్న, కృష్ణారెడ్డి, ఏఓ కృష్ణసందీప్, ఎంపీఓ నరేశ్, ఏపీఎం అజయ్, ఏపీఓ రవి పాల్గొన్నారు.

## ఓటు సద్వినియోగంతో ప్రజాస్వామ్యం బలోపేతం

- డీఈఓ అశోక్


ఓటుపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

సూర్యాపేట అర్బన్, మార్చి 6 : ఓటును సద్వినియోగం చేసుకోవడం ద్వారా ప్రజాస్వామ్యం బలపడుతుందని స్వీప్ నోడల్ అధికారి, జిల్లా విద్యాధికారి అశోక్ అన్నారు. బుధవారం స్థానిక స్పందన డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో కళాశాల క్యాంపస్ అంబాసిడర్ల సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటును రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, తోటి వారిని ప్రోత్సహించి ఓటు వేసేలా చూడాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి మాస్టర్ ట్రైనర్ పబ్బతి వెంకటేశ్వర్లు, సెక్టోరల్ అధికారి నూకల ప్రతాపరెడ్డి, కళాశాల క్యాంపస్ అంబాసిడర్లు వేణు, ఉదయ్‌కుమార్, దోహన్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**కావలెను**

సూర్యాపేట జిల్లాలోని గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో ఉన్నటువంటి ఆదర్శ పాఠశాల నందు అవుట్ సోర్సింగ్ పద్ధతిలో నైట్ వాచ్‌మెన్ స్వీపింగ్ స్కావెంజర్ పనిచేయుటకు (01) మగవారికి మాత్రమే ఆహ్వానించడం జరుగుతుంది. అర్హతలు: 42 years to 45, 7th class pass. చదవడం మరియు రాయడం వచ్చి ఉండాలి. Physical fitness. గరిడేపల్లి.. మండలం వాళ్ళకి ప్రాధాన్యత ఇవ్వబడును. Date:07/03/2024 నుండి 09/03/2024 ఆఫీస్ వేళలు 10am to 4pm. అడ్రస్: శ్రీ వెంకటేశ్వర ఏజెన్సీ. కొత్త వ్యవసాయ మార్కెట్ రోడ్, సూర్యాపేట. సెల్ నెం.6301665488.

NLG-

**WANTED**

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.

NT-311802-All

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |


# నాడు తప్పు అన్నది నేడు ఒప్పు ఎలా అయింది?

- ప్రజలపై భారాలు మోపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నాలు
- ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేయాలి
- కేసీఆర్‌కు చెడ్డ పేరు తెచ్చేందుకు కాళేశ్వరాన్ని కూల్చే కుట్ర
- ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్


మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నాకు ర్యాలీగా వెళ్తున్న ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు

బొడ్రాయిబజార్, మార్చి 6 : కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి చార్జీలు లేకుండా ఎల్ఆర్ఎస్(లే ఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్)ను ప్రజలకు ఉచితంగా వర్తింపజేయాలని ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పిలుపు మేరకు బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో వారు మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 25 లక్షల మంది ఎల్ఆర్ఎస్ లబ్ధిదారులున్నారని ప్రభుత్వ చర్యతో వారిపై రూ.25 వేల కోట్ల భారం పడుతుందన్నారు. ఒక్క సూర్యాపేట జిల్లా కేంద్రంలోనే 30 వేల మంది ఉన్నట్లు తెలిపారు. ఇప్పటి మంత్రులు భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీతక్క నాడు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేస్తామనడంతో పాటు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఏకంగా కోర్టుకు వెళ్లిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నాడు తమ ప్రభుత్వంలో తప్పు అయినది నేడు మీ ప్రభుత్వంలో రైట్ ఎలా అయిందో చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు రైతు బంధు రూ.16 వేలు, రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చేయక పోగా ఇచ్చే రైతు బంధును కూడా కొద్దిమందితో సరి పెట్టిందన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లబ్ధిదారులు కోటి 20 లక్షల మంది ఉంటే కేవలం 30 లక్షల మందికి మాత్రమే వర్తింపజేసినట్లు తెలిపారు. అధికారంలోకి రావడానికి అనేక మోసపూరిత మాటలు చెప్పిన కాంగ్రెస్ నేడు ప్రజలపై అదనపు భారాలు మోపేందుకు కుట్రలు పన్నుతున్నదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ మోసాన్ని ప్రజలు గ్రహించి కేసీఆర్‌ను దేవులాడుకుంటున్నట్లు చెప్పారు. కాళేశ్వరాన్ని కూల్చేందుకు, కేసీఆర్‌కు చెడ్డ పేరు తెచ్చేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నదని గత నాలుగున్నరేండ్లుగా రెండున్నర లక్షల ఎకరాలకు సాగు నీరందించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ ఇప్పుడు ఎందుకు పనికి రావడం లేదన్నారు. కేసీఆర్, బీఆర్ఎస్‌పై కోపం ఉంటే తాము తలపడుతాం కానీ రైతులను ఇబ్బంది పెట్టవద్దని, కాళేశ్వరం మరమ్మతులు చేపట్టి రైతులకు సాగునీరు అందించాలన్నారు. గత పదేండ్లుగా సూర్యాపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిపై ప్రజలు విశ్వాసం ఉంచి గెలిపించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడేందుకు బీఆర్ఎస్ సిద్ధంగా ఉన్నదని, ఎల్ఆర్ఎస్‌ను ప్రజలకు ఉచితంగా చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సవరాల సత్యనారాయణ, బూర బాలసైదులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, ఆయా మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, కౌన్సిలర్లు, మండలాధ్యక్షులు, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలను దోచుకునేందుకే ఎల్ఆర్ఎస్

### మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద పార్టీ శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడ : ఎల్ఆర్ఎస్ పేరుతో ప్రజల్ని దోచుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తుదారుడికి ప్రభుత్వం ఉచితంగా రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక బీఆర్ఎస్ కార్యాలయం నుంచి పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీగా ఖమ్మం క్రాస్ రోడ్డు వద్దకు చేరుకుని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 25.44 లక్షల మంది దరఖాస్తుదారులపై కనీసం లక్ష రూపాయల చొప్పున మొత్తం రూ.20 వేల కోట్ల వరకు భారాన్ని మోపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అడ్డగోలుగా మ్యానిఫెస్టోలో 420 హామీలు 6 గ్యారెంటీలను ఇచ్చిందని, కానీ బీఆర్ఎస్ అమలు చేసిన పథకాలు, కార్యక్రమాలే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ కోసం మార్గదర్శకాలు రూపొందించినప్పుడు, ఇదే కాంగ్రెస్ నేతలు అడ్డగోలుగా విమర్శించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి చార్జీలు వసూలు చేయబోమని ప్రకటించాలని, లేకుంటే భవిష్యత్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ అన్ని విభాగాల నాయకులు, ఎల్ఆర్ఎస్ బాధితులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్‌లో బీఆర్ఎస్ శ్రేణుల ధర్నా



హుజూర్‌నగర్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

హుజూర్‌నగర్ : బూటకపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఆదిలోనే ప్రజలను అష్టకష్టాల పాలు చేస్తున్నదని, ఎల్ఆర్ఎస్ అమలు సహించేది లేదని నియోజకవర్గస్థాయి బీఆర్ఎస్ శ్రేణులు అన్నారు. మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పిలుపు మేరకు హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించిన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజల పైన ఆర్థిక భారం మోపడానికే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. బీఆర్ఎస్ పథకాలను నాడు విమర్శించిన కాంగ్రెస్ నేడు వాటినే వాడుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. మార్చి 31 లోగా క్రమబద్ధీకరణ ప్రక్రియను ముగించాలనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సాగర్ ఆయకట్టు రైతులు సాగు నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రైతు బంధు జమ చేయాలన్నారు. కార్యక్రమంలో మఠంపల్లి జడ్పీటీసీ జగన్, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్, కౌన్సిలర్లు వీరయ్య, నాగేశ్వర్‌రావు, మంగమ్మ, నాయకులు కేఎల్ఎన్ రెడ్డి, సురేశ్, అప్పిరెడ్డి, నగేశ్, అంజిరెడ్డి, అలీ, రాంబాబు పాల్గొన్నారు.

## 'ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలి'



తుంగతుర్తి : మెయిన్‌రోడ్‌పై నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

తుంగతుర్తి : రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలని బీఆర్ఎస్ శ్రేణులు డిమాండ్ చేశాయి. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో మెయిన్ రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేయాలని, ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, 13 పథకాలతో పాటు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన 420 హామీలను అమలు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, ఎస్ఏ.రజాక్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, గుండగాని కవితారాములుగౌడ్, కందాల దామోదర్‌రెడ్డి, పులుసు వెంకటనారాయణగౌడ్, గోపగాని రమేశ్, గోపగాని శ్రీను, తడకమళ్ల రవికుమార్, ఆకారపు సైదులు, పూర్ణానాయక్, విజ్జినాయక్, యాకూనాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రుణాల మంజూరులో చిలుకూరు పీఏసీఎస్ ముందంజ

- నాబార్డు అధికారులు


చిలుకూరులోని పీఏసీఎస్‌ను సందర్శిస్తున్న నాబార్డు అధికారులు

చిలుకూరు, మార్చి 6 : దీర్ఘకాలిక, స్వల్పకాలిక, బంగారం తాకట్టుపై రుణాలు మంజూరు చేయడంలో చిలుకూరు పీఏసీఎస్ ఉమ్మడి జిల్లాలో ముందంజలో ఉన్నదని నాబార్డు అధికారులు తెలిపారు. చిలుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని బుధవారం వారు పరిశీలించి మాట్లాడారు. రాష్ట్రంలో అన్ని పీఏసీఎస్‌లు కంప్యూటీకరణ జరిగినట్లు చెప్పారు. నాబార్డు నుంచి చిలుకూరు పీఏసీఎస్ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం నాబార్డు అధికారులను సంఘంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాబార్డు డిప్యూటీ జనరల్ మేనేజర్ సోమనాథ్ భట్రాజీ, జిల్లా డెవలప్‌మెంట్ మేనేజర్లు సత్యనారాయణ, వినయ్‌కుమార్, డీసీసీబీ మేనేజర్ సుధాకర్, ఫీల్డ్ అధికారులు, చైర్మన్ అల్సకాని జనార్దన్, డైరెక్టర్లు, సీఈఓ లక్ష్మీనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

## సోమప్ప ఆలయ చైర్మన్‌గా సత్యనారాయణ

నేరేడుచర్ల, మార్చి 6 : మండంలోని సోమప్ప సోమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్‌గా నేరేడుచర్ల పట్టణానికి చెందిన చిత్తనూరి సత్యనారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వైస్ చైర్మన్‌గా లొడంగి లక్ష్మయ్య, సభ్యులుగా మాలోతు బాలమణి, పగిడిమర్రి సోములు, పెండెం సైదులు, ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాసశాస్త్రీ నియమితులయ్యారు.

## హుజూర్‌నగర్ ఆర్డీఓగా శ్రీనివాసులు బాధ్యతలు


హుజూర్‌నగర్‌లో బాధ్యతలు స్వీకరిస్తున్న ఆర్డీఓ శ్రీనివాసులు

హుజూర్‌నగర్, మార్చి 6 : హుజూర్‌నగర్ ఆర్డీఓగా వి.శ్రీనివాసులు బుధవారం తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి నర్సాపూర్‌కు బదిలీ కాగా నర్సాపూర్‌లో పనిచేస్తున్న శ్రీనివాసులు హుజూర్‌నగర్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- సైబర్ సెక్యూరిటీ డీఎస్పీ శ్రీనివాస్‌రావు


బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న సైబర్ డీఎస్పీ శ్రీనివాస్‌రావు, ప్రిన్సిపాల్ వెంకటేశులు

సూర్యాపేట అర్బన్, మార్చి 6 : సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సైబర్ సెక్యూరిటీ డీఎస్పీ శ్రీనివాస్‌రావు అన్నారు. బుధవారం ఎస్వీ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సైబర్ జాగ్రోక్త దివస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు సైబర్ నేరాలకు గురికాకుండా ముందుగానే అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం సైబర్ నేరాల అప్రమత్తత కోసం రూపొందించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశులు, ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

- ఎంపీపీ శ్రీనివాస్


హుజూర్‌నగర్ రూరల్ : సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీనివాస్

హుజూర్‌నగర్ రూరల్, మార్చి 6 : వేసవి దృష్ట్యా మండలంలోని గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. నీటి ఎద్దడి ఉన్న చోట నూతన బోర్లు వేయిస్తామన్నారు. కావునా అధికారులు సమన్వయంతో పనిచేసి పల్లెల్లో నీటి కొరత ఏర్పకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వివిధ శాఖల అధికారుల ప్రగతి నివేదికలను సమావేశంలో చదివి వినిపించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లావణ్య, మండల వైద్యాధికారి పుష్పలత, డీటీ కమలాకర్, ఎంఈఓ సైదానాయక్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మోతె : వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీఓ హరిసింగ్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 8 నుంచి 15 వరకు గ్రామాల్లో పైప్ లైన్ లీకేజీలు, కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ సంఘమిత్ర, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ పాండు, ఏఈ మణికంఠ, ప్రత్యేక అధికారులు గోపాల్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో సమస్యల పరిష్కారానికి కృషి

- నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ ప్రకాశ్


సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ప్రకాశ్

నేరేడుచర్ల, మార్చి 6 : నేరేడుచర్ల మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యల పరిష్కారంతో పాటు వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి నివారణకు ప్రాధాన్యత ఇస్తామని మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ తెలిపారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన అత్యవసర సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున భూగర్భ జలాలు అడుగంటి తాగునీటి సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉన్నదన్నారు. ఈ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అందుకు నిధుల మంజూరుకు సిద్ధమని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కౌన్సిలర్లు ఆయా వార్డుల్లో అవసరమైన మంచినీటి బోర్లు, పైపుల నిర్మాణం, ట్యాంకుల ద్వారా నీటి సరఫరా తదితర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యలు తలెత్తకుండా సహకరించాలని కోరారు. కౌన్సిలర్లు కొదమగుండ్ల సరిత, కొణతం చిన్న వెంకట్‌రెడ్డి, భాషా మాట్లాడుతూ.. విద్యుత్ లైన్లపై చెట్ల కొమ్మల తొలగింపు, శాంతినగర్ నుంచి కమలానగర్ వరకు రహదారిపై గుంతల పూడ్చివేత, మిషన్ భగీరథ నీరు ట్యాంకులకు సరఫరా కాకపోవడం, విద్యుత్ బిల్లు ఆలస్యంగా కొట్టడం వల్ల అధిక బిల్లులు వచ్చి వినియోగదారులు నష్టపోవడం వంటి సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం మున్సిపాలిటీలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారం కోసం రూ.19 లక్షలు వెచ్చించి చేపట్టే పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ అలక సరిత, కమిషనర్ అశోక్‌రెడ్డి, షహనాజ్, బానోత్ లలిత, తాళ్లూరి సాయి, నూకల సుగుణమ్మ, కుంకు సులోచన, వేమూరి నాగవేణి పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

ఇందుమూలముగా నా క్లయింటు M/s Shriram Finance Limited, Thirumalagiri బ్రాంచి వారు ఇచ్చిన బోగోట్టా ప్రకారము యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్తిరాస్థిని రిజిష్టరు తనఖా చేయించుకొని **శ్రీ/శ్రీమతి కొంగరి సోమల్లు, తండ్రి: అంజయ్య గారికి** ఋణము యిచ్చుటకు నిర్ణయించుకొన్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్తిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లయిములు, తనఖాలు, అగ్రిమెంటు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న ఎడల నేటి నుండి (7) ఏడు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు భాద్యులు కారు.

**SCHEDULE OF THE PROPERTY**

జిల్లా-రిజిస్ట్రార్ నల్లగొండ, సబ్-రిజిస్ట్రార్ సూర్యాపేట వారి జ్యూరిస్‌డిక్షనులోనూ, జిల్లా పరిషత్ సూర్యాపేట, తిరుమలగిరి మున్సిపల్ శివారులో ఇ.నెం. 6-37లో దక్షిణ భాగము గలది పూర్తిగా శిధిలమై కూల్చబడి ప్రస్తుతము ఖాళీస్థలము గల దాని విస్తీర్ణం 90.00 చ.గ. స్థలమునకు సరియగు 75.25 చ.మీ.లు గల స్థలము 6వ బ్లాకు Ambedkar Nagar Colony ఏరియా సమీపంలో యుండి దిగువ హద్దులు కలిగియున్నది. హద్దులు: ఉత్తరం: కొంగరి శోభన్‌బాబు ఇదే ఇంటి నెంబరు గల ఖాళస్థలము, దక్షిణం: ఇసరపు యాదగిరి గారి ఇల్లు, తూర్పు: బలుగుల సోమయ్య గారి ఇల్లు, పడమర: 12 అడుగుల రోడ్డు.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

**PUBLIC NOTICE**

ఇందుమూలముగా నా క్లయింటు M/s Shriram Finance Limited, Thirumalagiri బ్రాంచి వారు ఇచ్చిన బోగోట్టా ప్రకారము యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్తిరాస్థిని రిజిష్టరు తనఖా చేయించుకొని **శ్రీ/శ్రీమతి ఓర్సు జానయ్య, తండ్రి: వీరయ్య గారికి** ఋణము యిచ్చుటకు నిర్ణయించుకొన్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్తిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లయిములు, తనఖాలు, అగ్రిమెంటు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న ఎడల నేటి నుండి (7) ఏడు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు భాద్యులు కారు.

**SCHEDULE OF THE PROPERTY**

జిల్లా-రిజిస్ట్రార్ నల్లగొండ, సబ్-రిజిస్ట్రార్ సూర్యాపేట వారి జ్యూరిస్‌డిక్షనులోనూ, జిల్లా పరిషత్ నల్లగొండ, మండల పరిషత్తు తిరుమలగిరి, గ్రామపంచాయతీ బోర్డు తిరుమలగిరి పరిధిలోగల తిరుమలగిరి రెవిన్యూ గ్రామ శివారు నందు గల సర్వే నెం. 438లో 242 చ.గ.లు సరియగు 202.34 చ.మీ. కలిగి ఈ దిగువ హద్దులు కలిగియున్నది. హద్దులు తూర్పు: కొమ్మిడి జోగిరెడ్డి గారి భూమి, పడమర: 12 ఫీట్ల దారి, ఉత్తరం: కొమ్మిడి చినరాజిరెడ్డి, దక్షిణం: ఓర్సు వెంకన్న గారి స్థలము.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117